హైవేలో చేపల మార్కెట్ ఏర్పాటు: కలెక్టర్

మత్స్యకార మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

కూసుమంచి, ఆగస్టు 3: పాలేరులో చేపల అమ్మకాల అడ్డాను హైవేలో శాశ్వతంగా ఉండేలా మార్కెట్ ఏర్పాటును పరిశీలిస్తామని ఇందుకు ఒకటి రెండు రోజుల్లో అధికారులను పంపించి స్థలంతో పాటు కావాల్సిన వాటిపై సర్వే చేస్తామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. మండలంలోని పాలేరు రిజర్వాయర్ వద్ద మత్స్యకారులు మహిళలు చేపలు అమ్ముతున్న విషయాన్ని గమనించి వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. సూర్యాపేట-ఖమ్మం కొత్తగా హైవే ఏర్పాటు తరువాత అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు. వాటి విషయంలో ఏంచేయాలని మహిళలను అడుగగా మార్కెట్‌ను హైవేలో స్థలాన్ని చూపించాలని కోరారు. కలెక్టర్ వెంట ఆర్డీవో గణేశ్, సీఈ విద్యాసాగర్, ఈఈ వెంకటేశ్వర్లు, అనన్య, డీఈలు రత్నకుమారి, మన్మధరావు, తహసీల్దార్ సురేశ్ కుమార్, ఏవో వాణి, హెచ్‌వో అపర్ణ, ఏడీఏ కోక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మమతలో లేజర్‌తో 'ప్రొస్టేట్' శస్త్రచికిత్స

శస్త్రచికిత్స గురించి వివరిస్తున్న డాక్టర్ రామస్వామి

రఘునాథపాలెం, ఆగస్టు 3 : ఖమ్మం మమత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో లేజర్ పద్ధతిలో ప్రొస్టేట్ సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామస్వామి, డాక్టర్ శశికుమార్, డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం మమత సూపర్ స్పెషాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరుదైన శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంకు చెందిన హరిసింగ్(78) ప్రొస్టేట్ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. ఆరోగ్యశ్రీ ద్వారా లేజర్ పద్ధతిలో ఉచితంగా చికిత్స నిర్వహించి అదేరోజున డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్లు తెలిపారు. సుమారు రూ.1.50 లక్షలు ఖర్చయ్యే ఈ చికిత్సను మమతలో ఆరోగ్యశ్రీ ద్వారా చేసిన తొలి సర్జరీగా పేర్కొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

మాట్లాడుతున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత

మధిర, ఆగస్టు 3: తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, శిశువుకు రోగనిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి సెక్టార్-2 అంగన్‌వాడీ సెంటర్‌లో సెక్టార్ సూపర్‌వైజర్ జక్కుల నాగసత్యవతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. అనంతరం పిల్లలకు అన్నప్రసన్న, గర్భినులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ కల్యాణి, సూపర్‌వైజర్ నాగసత్యావతి, ఏఎన్‌ఎం లీల, హెచ్‌ఎం అప్పారావు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మధిర రూరల్‌లో..

మధిర రూరల్, ఆగస్టు 3: మండలంలోని మాటూరుపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో శరత్‌బాబు, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సిరిపురంలో...

వైరారూరల్, ఆగస్టు 3 : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మధిర ప్రాజెక్ట్ వైరా3 సెక్టార్ కేజీ సిరిపురం1 సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

కారేపల్లిలో..

కారేపల్లి, ఆగస్టు 3: స్థానిక పంచాయతీ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ, అంగన్‌వాడీ టీచర్లు శనగ బేబి, డి.విజయకుమారి, లక్ష్మి, రఘుపతి, రజిని పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో..

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 3: తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం నగరంలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని ఆయా కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి బీ.వీరభద్రమ్మ, సెక్టార్ పర్యవేక్షకురాలు, ఆయా సెంటర్ల టీచర్లు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం మండలంలో..

రఘునాథపాలెం, ఆగస్టు 3 : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అన్నప్రాసన వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, నజ్మా, లక్ష్మి, ఉపవాణి, కవిత, హెల్పర్ భద్రమ్మ, తల్లులు పాల్గొన్నారు.

కోతల్లేని విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి, ఎల్‌వోసీ పత్రాలు అందజేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

ముదిగొండ, ఆగస్టు 3: కోతల్లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా మా లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. శనివారం మండలంలోని కమలాపురం గ్రామంలో సుమారు రూ.15 కోట్లతో నిర్మిస్తున్న బీటీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మల్లన్న పాలెంలోని 132/33 కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అన్ని కేటాయింపులు బడ్జెట్‌లో చేశామని చెప్పారు. ఇప్పటికే 1.5 లక్షల వరకూ మాఫీ చేశామనీ త్వరలోనే రూ.2 లక్షల మాఫీ చేస్తామని, రేషన్ కార్డు లేని వారికి సైతం రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఎవరూ అధైర్య పడొద్దన్నారు. గృహ జ్యోతి పథకంలో రేషన్ కార్డు లేని వారికి ఉచిత విద్యుత్ రావటం లేదని కొందరు ప్రశ్నించగా త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేసిన భట్టి

చింతకాని, ఆగస్టు 3: చింతకాని గ్రామానికి చెందిన ఇద్దరికి రూ.6.25లక్షల ఎల్‌వోసీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. శనివారం చింతకానిలో జరిగిన దళితబంధు సమీక్షా అనంతరం రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో చింతకానికి చెందిన కిలారు మనోహర్ విజ్ఞప్తి మేరకు స్పందించిన భట్టి బాధితుల ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం కట్టా రోహిత్‌కు రూ.1లక్షా 25 వేలు, కట్టా ఇందుకు రూ.5 లక్షల ఎల్‌వోసిని కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం ఆసుపత్రిపై అపోహలొద్దు -మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం, ఆగస్టు 3: తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిపై మిత్రపక్షాలు, ప్రతిపక్ష కార్యకర్తలు మిత్రులకు ఎలాంటి అపోహలు వద్దని ఆసుపత్రి ఎక్కడికి పోదని ఇక్కడే ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెంలో 101 మంది లబ్ధిదారులకు రూ.28 లక్షల చెక్కులను అందజేసి మాట్లాడారు. తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామని, ఇక్కడే త్వరలోనే మాత శిశు సంక్షేమ ఆస్పత్రి నిర్మాణాన్ని చేపడతామని చెప్పారు. తిరుమలాయపాలెంలో ఐటీఐ కళాశాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. మాదిగ సంఘాల నాయకులు విజ్ఞప్తి మేరకు మండలంలో భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని తహసీల్దారు రామకృష్ణను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో సిలార్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇస్లావత్ తండా వద్ద శ్రీభక్తరామదాసు ఎత్తిపోతల పథకం పంప్ హౌజ్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.

'నెలనెలా వెన్నెల' బ్రోచర్ విడుదల

ఖమ్మం, ఆగస్టు 3 : నెలనెల వెన్నెల 7వ వార్షికోత్సవ పోస్టర్‌ను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విడుదల చేశారు. శనివారం చింతకాని మండలంలోని రైతువేదికలో జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో నెలనెలా వెన్నెల 7వ వార్షికోత్సవ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన సంఘ నాటికల పోటీల బ్రోచర్‌ను విడుదల చేశారు. తెలంగాణలోని ప్రతి కళాకారుడు ఈ నాటిక పోటీల్లో పాల్గొని వీక్షించాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కళాపరిషత్ చైర్మన్ డాక్టర్ నాగబత్తిని రవి, నెలనెలా వెన్నెల నిర్వాహకులు ఏ సుబ్రహ్మణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీ విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రశంసలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 3 : నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలకు చెందిన విద్యార్థుల ప్రదర్శనలు జేఎన్‌టీయూ హైదరాబాద్ క్యాంపస్‌లో టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూమేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టార్క్ 1.0 సదస్సుకు ఎంపిక అవ్వడం గర్వకారణమని చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. రాష్ట్రస్థాయిలో 63 గ్రూప్‌లు ఎంపిక కాగా ఎస్‌బీఐటీ నుంచి 8 ఆలోచనలు పంపగా, చివరి దశకు 3 ఆవిష్కరణలు చేరి ప్రశంసలు అందుకున్నాయన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

పెండింగ్ బిల్లులు తక్షణమే రిలీజ్ చేయాలి

పెనుబల్లి, ఆగస్టు 3 : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు తక్షణమే రిలీజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక చలమాల సూర్యనారయణ భవనంలో యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గరిడేపల్లి లక్ష్మీ, చావాల నేలమ్మ, అన్నపూర్ణ, లక్ష్మీ, రాధ, కాసమ్మ, మాణిక్యమ్మ, చైతన్య పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన

కారేపల్లి, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి తెలిపారు. స్థానిక కళాశాలలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 30వరకు ఇంటర్ ప్రవేశాలకు అవకాశం ఉన్నందున పదోతరగతి పాసై ఇంకా కళాశాలలో చేరని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ వైద్యశాలకు కుర్చీల వితరణ

వైరాటౌన్, ఆగస్టు 3 : గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో రీజియన్ చైర్‌పర్సన్ లయన్ డీపీసీరావు పుట్టినరోజు సందర్భంగా 100 పడకల హాస్పిటల్‌కు 10 కుర్చీలు అందించారు.

పదవులు ఉన్నా.. లేకున్నా ప్రజల్లోనే ఉండాలి

పెనుబల్లి: ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర, బోనకల్లులో బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, ఆగస్టు 3: ఈ నెల 5న పదవీ విరమణ చేయబోతున్న వారు పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లోనే, ప్రజాసమస్యలపైనే నిలబడాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం తల్లాడ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సండ్ర మాట్లాడారు. ప్రజలు ఎప్పుడూ అభివృద్ధి కోరుకుంటారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల అభివృద్ధిని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ ఎంపీటీసీలను సత్కరించారు. కార్యక్రమంలో నల్లమల్ల పుల్లయ్య, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ముదిగొండ, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు ఎంపీపీలు, జడ్పీటీసీలు కట్టా అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించినప్పుడే గుర్తింపు వస్తుంది

బోనకల్లు, ఆగస్టు 3: ప్రజలకు సేవలు అందించిన వారికి గుర్తింపు వస్తుందని బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 6వ తేదీతో మండలంలోని ఎంపీటీసీల పదవీకాలం ముగియనుంది. ఇటీవల కార్యాలయం నుంచి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. శనివారం బోనకల్లులో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం వారికి సన్మానించి మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంకనాల సౌభాగ్యం, జడ్పీటీసీ మోదుగుల సుధీర్‌బాబు, ఎంపీడీవో లకావత్ రాజు, కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ, సీపీఎం నాయకులు పైడిపల్లి కిషోర్, గాలి దుర్గారావు, వెంగళ ఆనందరావు, రావుట్ల సత్యనారాయణ, దొండపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి మాలతి

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి మాలతి

తిరుమలాయపాలెం, ఆగస్టు 3 : గ్రామీణ ప్రాంతాల్లో జ్వరపీడితులను గుర్తించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాలతి వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆమె సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులతో మాట్లాడి వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్నందున నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్‌వో రాజశేఖర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పచ్చదనంపై సమీక్షా సమావేశం

వేంసూరు, ఆగస్టు 3 : స్థానిక రైతువేదికలో శనివారం ఎంపీడీవో రమాదేవి అధ్యక్షతన స్వచ్ఛదనం.. పచ్చదనంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 5 నుంచి ఆగస్టు 9వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రంజిత్‌కుమార్, ఎంఈవో చలంచర్ల వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జయలక్ష్మి, పీఆర్ ఏఈ సాయి, ఐబీ ఏఈ రవికాంత్, ఏపీవో కోటేశ్వరరావు, ఏపీఎం శ్రీనివాస్, సూపర్‌వైజర్లు భవానీ, కమల, పీహెచ్‌సీ వైద్యురాలు ఇందుప్రియాంక, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చక్కగా చదవాలి.. గొప్పగా ఎదగాలి

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 3: చక్కగా చదువుకొని గొప్పగా ఎదగాలని నవచైతన్య స్వచ్ఛంధ సేవాసంస్థ చైర్మన్ గాదె నరసింహారెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని గుడిపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, చిన్నారులకు అవసరమైన పరీక్షాప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, పలకలు, బలపాలు, స్వీట్స్ నవచైతన్య స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. తాను ఉపాధ్యాయినిగా పనిచేసిన పాఠశాల విద్యార్థుల నడుమ తన మనువరాలి జన్మదిన వేడుకలు జరుఉపకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రత్నరాజు, యేషయా, నాగు, సురేశ్, సుదీర్, ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి, అనసూయ, అంగన్‌వాడీ టీచర్ శకుంతల, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు: సీఐ

మాట్లాడుతున్న మధిర సీఐ మధు

మధిర, ఆగస్టు 3: నిషేధిత గంజాయిను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర సీఐ మధు హెచ్చరించారు. శనివారం మధిర సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు గంజాయి అక్రమంగా మధిర వైపునకు హోండా యాక్టివ్‌పై వస్తున్నారు. సమాచారం మేరకు మధిర పట్టణ ఎస్సై ఎన్ సంధ్య తన సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం రాయపట్నం మున్నేరు వంతెన దగ్గరకు మాటు వేసి ముగ్గురు వ్యక్తులు ఒకే వాహనంపై వస్తుండగా వారి వాహనాన్ని ఆపి వారి వద్ద ఉన్న బ్యాగులో ఏముందని ప్రశ్నించారు. ఆ ముగ్గురు వ్యక్తులు తడబాటుతూ వారి వద్ద ఉన్న బ్యాగును చూపించారన్నారు. బ్యాగులో బ్రౌన్ కలర్ ప్లాస్టర్‌తో చుట్టి ఒకేసైజ్‌తోలో కలిగి ఉన్న రెండు ప్యాకెట్లు, ఒక చిన్నప్యాకెట్లు గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి శనివారం కోర్టుకు రిమాండ్ నిమిత్తం పంపామని సీఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

మధిర, ఆగస్టు 3: ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం మధిర పట్టణంలో చోటు చేసుకున్నది. రంగా అప్పారావు కాంప్లెక్స్ సమీపంలోని ఇంటిలో మాచర్ల ప్రవీణ్ (45) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు చిట్‌ఫండ్ కంపెనీలో పని చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి మధిరలో ఉంటున్న తన సోదరుడైన మాచర్ల నవీన్ ఇంటికి వచ్చాడు. సోదరుడు నవీన్ పట్టణంలోని ఒక హోటల్లో పనిచేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతను ఇంటికి వచ్చే సరికి ప్రవీణ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చింతకాని, ఆగస్టు 3: ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు. చింతకాని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కలకుంట్ల కరుణాకర్ (40) ఆర్థిక పరిస్థితి సరిగాలేక జూలై 28న ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు ఖమ్మంలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. భార్య నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై షేక్ నాగుల్‌మీరా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రీన్‌ఫీల్డ్‌హైవే ఇరువైపులా ఎగ్జిట్‌కు భూసేకరణ

ఎర్రుపాలెం, ఆగస్టు 3: అమరావతి నుంచి నాగ్‌పూర్ వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఎర్రుపాలెం సమీపంలోని పెగళ్లపాడు ఆర్వోబీ పక్కన ఎగ్జిట్ ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ అధికారులు శనివారం భూసేకరణ చేపట్టారు. రెండువైపులా నిర్మించనున్న రహదారికి 15 మంది రైతుల నుంచి భూమిని సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వేలో సర్వేయర్ రాజశేఖర్, రైతులు గురుస్వామి, రత్నబాబు పాల్గొన్నారు. గ్రీన్‌ఫీల్డ్‌హైవే ఎగ్జిట్ నుంచి జమలాపురం రహదారి కలిపేందుకు కిలోమీటర్ మేర విస్తరింపచేయాలని ప్రజలు కోరుతున్నారు.

రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి రుణ సదుపాయం

ఖమ్మం వ్యవసాయం, ఆగష్టు 3 : పంటల రుణమాఫీ పథకం ద్వారా రుణ విముక్తులైన రైతులకు తిరిగి పంట రుణాలు కల్పిస్తామని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి అబీద్ ఉర్ రెహమాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ పొందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి జిల్లా రైతులు తిరిగి పంట రుణాలు పొందేందుకు యాబ్రాంచీలు, సొసైటీలను సంప్రదించాలని పేర్కొన్నారు.

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

మధిర, ఆగస్టు 3: మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా మండల అధ్యక్షురాలు తేజావత్ వజ్రమ్మ అన్నారు. శనివారం స్థానిక బోడేపూడి భవనం వజ్రమ్మ అధ్యక్షతన జరిగిన ఐద్వా మధిర మండల కమిటీ సమావేశంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడారు. మహిళల పట్ల చులకన భావన, లైంగిక వేధింపులు, కుటుంబ భారం బాధ్యత, చుట్టుముట్టి వేధిస్తున్నాయన్నారు. సమావేశంలో గౌరరాజు ధనలక్ష్మి, రమాదేవి, గరపాకుల మంగమ్మ, చిర్రా ధనలక్ష్మి, దుర్గమ్మ, రాణి, విజయమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

సత్తుపల్లి, ఆగస్టు 3 : ఆగస్టు 5 నుంచి 9 వరకు మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామస్తులు సమన్వయంతో పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ఎవరికి వారు శ్రమదానం చేస్తూ ముందుకు రావాలని ఎంపీడీవో నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మార్కెటింగ్‌శాఖ డీఈగా ఎల్లేష్

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 3: జిల్లా మార్కెటింగ్‌శాఖ డిప్యూటీ ఇంజినీరింగ్‌గా ఎం ఎల్లేష్ నియామకమయ్యారు. ఇన్‌చార్జి డీఈగా విధులు నిర్వహించిన కమలహాసన్‌రెడ్డి కొద్ది నెలల క్రితం బదిలీ కావడంతో నాటినుంచి ఆ పోస్టు ఖాళీగానే ఉన్నది. సాధారణ బదిలీల్లో భాగంగా వరంగల్ మార్కెటింగ్‌శాఖ డీఈగా విధులు నిర్వహిస్తున్న ఎల్లేష్ ఖమ్మంకు బదిలీ అయ్యారు. శనివారం డీఎంవో కార్యాలయం బ్లాక్‌లో ఉన్న డీఈ ఆఫీస్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

రఘునాథపాలెం, ఆగస్టు 3: ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సీహెచ్ స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలుశాఖల అధికారులు పాల్గొనే ఈ ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

స్మార్ట్‌కిడ్జ్‌లో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 3 : నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శనివారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ మిత్రులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టి మిఠాయిలు తినిపించి తమ స్నేహబంధాన్ని చాటారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్రివేణి పాఠశాలలో...

నగరంలోని త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సదరం రెన్యూవల్